# నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలుపుతా

- ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్
- జోరుగా ఎన్నికల ప్రచారం
- వినూత్న రీతిలో ఓట్ల అభ్యర్థన
- గులాబీ దళానికి పజలు బ్రహ్మరథం



నరేంద్రనగర్‌లో తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ గోల్నాక, అక్టోబర్ 29 : అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, నగరంలోనే అగ్రభాగాన నిలుపుతానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నల్లకుంట డివిజన్‌లోని టీఆర్టీకాలనీ, అంజయ్యనగర్, సంజయ్‌గాంధీనగర్ తదితర ప్రాంతాలలో ఆయన డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి వచ్చే పార్టీ ఎమ్మెల్యేగా ఉంటేనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడ్, గోనె ప్రదీప్‌రావు, యూసుఫ్, కూర నరేందర్, రమణానాయుడు, విజయ్ కుమార్, భూపతినాథ్, విజయేంద్రసాగర్, కిషన్‌రావు, గాలపల్లి శంకర్, మూర్తి, చంద్రప్రభ, ఇర్ఫానా సుల్తానా, క్రిస్టోలైట్, రేణుక, లావణ్య, స్వప్న పాల్గొన్నారు.




సంజయ్‌గాంధీనగర్‌లో కాలేరు వెంకటేశ్‌కు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

**గడప గడపకూ ఎన్నికల ప్రచారం..**


అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ఎన్నికల ప్రచారంలో గడపగడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓటర్లుకు వివరిస్తూ మళ్లీ తనను ఆశీర్వదించాలని ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ప్రతిపక్షాలకు నిద్రలేకుండా చేస్తున్నాడు. ఆదివారం కాలేరు వెంకటేశ్ అన్నపూర్ణనగర్ కాలనీలోని నల్లపోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం అంబర్‌పేట డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిద్దార్థ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వందలాది మంది బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులుతో కలసి అంబర్‌పేట డివిజన్ న్యూ అన్నపూర్ణనగర్, నరేంద్రనగర్, హైమద్‌నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో గత నాలుగున్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు జై కొడుతూ స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధిని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఓటర్లకు అందజేస్తూ మరో సారి తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, బీఆర్‌ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, ఎర్రబోలు నరసింహారెడ్డితో పాటు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



టీఆర్టీ కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



నరేంద్రనగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్



గోల్నాకలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్





హైమద్‌నగర్‌లో మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## సీఎం కేసీఆర్ మ్యానిఫెస్ట్‌లో అన్ని వర్గాల ప్రజలపై వరాల జల్లు

కాచిగూడ,అక్టోబర్ 29: బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్ట్‌లో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలపై వరాల జల్లు కురిపించారని బీఆర్‌ఎస్ నాయకుడు యుసుఫొద్దీన్ అన్నా రు. అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా డివిజన్‌లోని సుందర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆదివారం ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పనిచేసి అంబర్‌పేటలో గులాబీ జెండాను ఎగురవేసి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న యుసుఫొద్దీన్

## మా మద్దతు కాలేరు వెంకటేశ్‌కే



పద్మాశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆ సంఘం మహిళలను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్

గోల్నాక, అక్టోబర్ 29: సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేసిన అభివృద్ధికి ఆకర్శితులమై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అంబర్‌పేట డివిజన్ పద్మశాలి సంఘం ప్రతినిధులు ప్రకటించారు. ఆదివారం అంబర్‌పేట ఎస్‌ఆర్‌జీ ఫంక్షన్ హాల్లో అంబర్‌పేట డివిజన పద్మశాలి సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌తో కలసి కాలేరు వెంకటేశ్ హాజరై మాట్లాడారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు మద్దతు తెలపడం ఆనందగా ఉందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు.పద్మశాలీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం ప్రతినిధులు గట్టయ్య, అంజయ్య, విజయ్, సత్యనారాయణ, పాండురంగం, తిరుపతయ్య, బి.సత్యనారాయణతో పాటు పెద్ద ఎత్తున ఆ సంఘం మహిళలు పాల్గొన్నారు.



హాజరైన పద్మశాలి సంఘం ప్రతినిధులు


## సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపిస్తాయి



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్

కాచిగూడ, అక్టోబర్ 29: సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపిస్తాయని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి క్రాంతి, పాండురంగ, సాయి, గౌస్ తదితరులతో ఆదివారం గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సమావేశాన్ని ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అంచనాలకు మించి అనూహ్యంగా అధిక సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## బీమా సదుపాయన్ని సద్వినియోగం చేసుకోవాలి



బీమా ఫాంలను అందజేస్తున్న శంకర్‌ముదిరాజ్ తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 29: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బీమా సదుపాయన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్‌ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. గోల్నాక డివిజన్ ఆర్టీసీ క్వార్టర్స్‌లో ఆదివారం అంబర్‌పేట మత్స్య సహకార సొసైటీ సంఘం ఆధ్వర్యంలో రూ.5 లక్షల రూపాయల ఉచిత భీమా వైద్యానికి సంబంధించిన ఫాంలను ముదిరాజ్‌లకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వందల జబ్బులకు రూ.5 లక్షల వరకు ప్రైవేటు, ప్రభుత్వ దవాఖానలలో చికిత్స చేయించుకోవచ్చని సూచించారు. మోతె రోహిత్‌ముదిరాజ్, సతీశ్‌ముదిరాజ్, భరత్‌రాజ్‌ముదిరాజ్, ప్రభాకర్‌ముదిరాజ్, కిశోర్, లక్ష్మణ్, సురేందర్, బుచ్చయ్య, కృష్ణంరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.